క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నోముల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు కె. బాలసుబ్రమణ్యం

నకిరేకల్ : శాసన సభ ఎన్నికల నేపథ్యంలో నకిరేకల్ మండలంలోని వివిధ గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకుడు కె. బాలసుబ్రమణ్యం శుక్రవారం సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై బూత్ లెవల్ అధికారులతో సమీక్షించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎన్నికల సమన్వయ అధికారి కోణం శ్రీనివాస్ ఉన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా



సమావేశానికి హాజరైన అధికారులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. తిరిగి శుక్రవారం ఏర్పాటు చేయగా పలు శాఖల అధికారులు హాజరయ్యారు కానీ ప్రజాప్రతినిధులు ఎవరూ హాజరు కాలేదు. దీంతో కోరం లేని కారణంగా సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి తెలిపారు.

టీఎల్ కాంతారావుకు ఘన నివాళి



కాంతారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్; రామగిరి : తెలంగాణ ప్రాంతానికి చెందిన తొలితరం హీరో టీఎల్ కాంతారావు శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం నల్లగొండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో నల్లగొండ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి పున్న అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గర్వించదగిన కథానాయకుడు టీఎల్ కాంతారావు అని కొనియాడారు. కాంతారావు శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి సత్యం, దీకొండ వెంకటేశ్వర్లు, యం వి. విద్యాసాగర్‌రాజు, నగేష్ పాల్గొన్నారు.

ఆస్పత్రి ఎదుట ఆందోళన



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మర్రిగూడ : మండల కేంద్రంలో ఉన్న సీహెచ్‌సీలో ప్రత్యేక వైద్యులు అందుబాటులో లేరని ఆరోపిస్తూ గ్రామస్తులు ఆస్పత్రి ఎదుట శుక్రవారం ఆందోళన చేశారు. మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన పగడాల రఘు కూతురుకు గురువారం రాత్రి చెవిపోటు రాగా ఆస్పత్రికి వెళ్తే వైద్యులు చికిత్స అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. శుక్రవారం ఉదయం ఆస్పత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సంబంధిత డ్యూటీ వైద్యులను వివరణ కోరగా రాత్రి సమయంలో విధులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగేష్, శ్రీశైలం, జావిద్, వినోద్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

యూబీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కస్టమర్లతో కేక్ కట్ చేయిస్తున్న మేనేజర్ నర్సిరెడ్డి

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడలో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ మేనేజర్ నర్సిరెడ్డి కోరారు. శుక్రవారం బ్యాంకులో 105వ వార్షికోత్సవాన్ని ఖాతాదారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సూరజ్‌సింగ్, పాస్టర్ గణేశ్, సుధాకర్, సిబ్బంది రాఘవేందర్, నరేష్, లింగయ్యలు పాల్గొన్నారు.

ఆఖరి రోజు భారీగా నామినేషన్లు



నల్లగొండ : బీఎస్పీ తరఫున నామినేషన్ దాఖలు చేస్తున్న కోమటిరెడ్డి సాయితేజారెడ్డి



దేశగాని గోపాలస్వామి



పుల్లెంల శంకరయ్య



జనగాం అంజయ్య



కొండేటి మల్లయ్య



మెరుగు వెంకటేశ్వర్లు

నల్లగొండ : నల్లగొండ నియోజకవర్గానికి శుక్రవారం భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు 30 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 3 నుంచి నామినేషన్ల ఘట్టం ముగిసే వరకు మొత్తం 39 మంది 72 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. 2018 ఎన్నికల్లో 26 మంది 52 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు.

చివరి రోజు నామినేషన్లు సమర్పించిన వారు..

బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి తరఫున 2 సెట్ల నామినేషన్ పత్రాలు, సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తరఫున మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి తవిటి నర్సింహ, జనతా కాంగ్రెస్ నుంచి దేశగాని గోపాలస్వామి, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి వడ్డెబోయిన సైదులు, భారత చైతన్య యువజన పార్టీ నుంచి పగడాల భిక్షపతి, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పాలిశెట్టి వెంకటేశ్వర్లు, సోమారపు సత్యనారాయణ, కందిమల్ల నరేందర్‌రెడ్డి, రేఖల సైదులు, గోలి సైదులు, గుంటోజు వెంకటాచారి, కొండేటి మల్లయ్య, వల్కి క్రాంతికుమార్, గులాం సుభాని, మహ్మద్ నజీర్, నందదీప వేణుమాధవ్, మహ్మద్ మాజీద్, సూరారపు పరమేష్, కందిమల్ల భాస్కర్‌లు నామినేషన్ పత్రాలు అందజేశారు. ధర్మసమాజ్ పార్టీ నుంచి పుల్లెంల శంకరయ్య, జన శంఖారావం పార్టీ నుంచి జనగాం అంజయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొండేటి మల్లయ్య, ప్రజాఏక్తా పార్టీ నుంచి చేదుబుద్ది రమేష్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పిల్లి రామరాజుయాదవ్, బీజేపీ నుంచి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ పార్టీ నుంచి కంచర్ల ఆనంద్‌రెడ్డి, యుగ తులసి పార్టీ నుంచి మెరుగు వెంకటేశ్వర్లు, బీఎస్పీ నుంచి కోమటిరెడ్డి సాయితేజారెడ్డిలు నామినేషన్లు సమర్పించారు.

నకిరేకల్ : శాసనసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. నకిరేకల్ నియోజకవర్గంలో చివరి రోజు 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 33 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్లు సమర్పించారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. 11, 12 తేదీల్లో సెలవులు ఉన్నందున 13న తేదీన నామినేషన్ల పరిశీలన, 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం పోటీలో నిలిచే అభ్యర్థులు జాబితా ప్రకటన ఉంటుందని వివరించారు.

మునుగోడులో 31 మంది 42 సెట్లు

చండూరు : ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణలో భాగంగా చివరి రోజైన శుక్రవారం 31మంది అభ్యర్థులు 42 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి తరఫున బీజేపీ నాయకులు, సీపీఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి తరఫున సీపీఎం నాయకులు, డీఎస్పీ అభ్యర్థి ఏర్పుల గాలయ్య తరఫున డీఎస్పీ నాయకులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా కట్ట ప్రభాకర్‌రెడ్డి, గాలంక విజయ్‌కుమార్, మర్రి రామస్వామి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అవ్వారు వేణుకుమార్, పి.శివకుమార్, మెగావత్ గణేశ్, నూనె సురేష్, దేపావత్ పరశురాం, బొల్లపల్లి నరేష్, కోరే యాదయ్య, చేరుక శివకుమార్, అచ్చెన శ్రీనివాస్, కరెంటోతు చందర్, బొలుగురి కిరణ్, వంగాల వెంకటరెడ్డి, మొద్దు కుమార్, కిన్నెర యాదయ్య, నరసింహ గిరి, మల్లేష్ ఊదరి, సిలువేరు మల్లయ్య, నర్రి స్వామి, జింకల కృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, రాపోలు నరేందర్, కొత్త వెంకటయ్య, భీమనపల్లి వెంకటరమణ, అంతి శ్రీనయ్య నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా ఇప్పటి వరకు 51 మంది అభ్యర్థులు 90 సెట్ల నామినేషన్లు సమర్పించినట్లు ఆర్‌ఓ దామోదర్‌రావు తెలిపారు.



చండూరులో నామినేషన్ వేస్తున్న కుంభంపాటి సత్యనారాయణ

యుగ తులసి నాయకుల నామినేషన్

చండూరు : ఉప ఎన్నికలో మునుగోడులో రోడ్డు రోలర్ గుర్తుతో బరిలో నిలిచిన యుగ తులసి పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి శివకుమార్ తరఫున ఆయన అనుచరులు శుక్రవారం మునుగోడు అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఉప ఎన్నిక సమయంలో ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచిన శివకుమార్‌కు రోడ్డు రోలర్ గుర్తు రాగా ఆయన ఇటీవల పార్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికలో కూడా రోడ్డు రోలర్ గుర్తును కేటాయించినది. నామినేషన్ అందజేసినవారిలో సంగమేశ్వరచారి, ఉపేందర్, ప్రవీణ్ కుమార్, ఎండీ మహబూబ్ తదితరులు ఉన్నారు.

వేలం పాట వాయిదా

కనగల్ : దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం వద్ద శుక్రవారం జరగాల్సిన బహిరంగ వేలం పాట వాయిదా వేసినట్లు కార్యనిర్వాహణ అధికారి జల్లేపల్లి జయరామయ్య, చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి తెలిపారు. వేలం పాటకు డిపాజిట్ చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో తిరిగి ఈ నెల 18న వేలం పాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఆదర్శమూర్తి వెంకటనర్సమ్మ

శాలిగౌరారం: ఆపదలో ఉన్నవారిని ఆదుకుని సహాయపడిన అడ్లూరు గ్రామానికి చెందిన కట్టా వెంకటనర్సమ్మ జీవితం ఆదర్శప్రాయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి అన్నారు. అడ్లూరు గ్రామంలో శుక్రవారం వెంకటనర్సమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటనర్సమ్మ చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



వెంకటనర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కోట కిశోర్‌బాబు

కట్టంగూర్ : విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో నిరంతరం శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఇండియా లిట్రసీ ప్రాజెక్ట్ కెరీర్ గైడ్ కోట కిశోర్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్య భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రపంచస్థాయిలో జరుగుతున్న సాంకేతిక మార్పులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రంగరాజు జ్యోతి ఉపాధ్యాయులు ఉన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను నిలదీయాలి



మాట్లాడుతున్న దర్శనం నర్సింహ

కనగల్ : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను నిలదీయాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ దర్శనం నర్సింహ అన్నారు. శుక్రవారం కనగల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఉద్యమ ఆకాంక్షలను, ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఏ ఒక్కటి కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వం నేరవేర్చలేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు కొల్లగొట్టి, రైతులకు రుణమాఫీ చేయకుండా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మోసం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో దాడి భాస్కర్‌రెడ్డి, కావాలి యాదగిరి, దోటి సైదులు, సోమగాని యాదయ్య, జోగు కృష్ణ, కొత్త శంకర్, వెలుగు కొండల్, మంద రంజిత్‌రావు, మహేశ్వరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గ ప్రజలే నా ప్రాణం

- కాంగ్రెస్ పార్టీ మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చండూరు : మునుగోడు నియోజకవర్గ ప్రజలే నా ప్రాణమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తన నామినేషన్ కార్యక్రమానికి మునుగోడు క్యాంపు కార్యాలయం నుంచి చండూరు వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనను కొందరు నియోజకవర్గంలో తిరగనని అసత్య ప్రచారం చేస్తున్నారని, తాను సింహం లాంటోన్ని అని ఒక్కసారి వస్తే వందల మంది పేదలకు సహాయం చేస్తానని, కొందరు నక్క లాంటివారని ఎన్నిసార్లు తిరిగినా ఏమి చేయలేరని విమర్శించారు. అంతకు ముందు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూపారాణి, నారబోయిన రవి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నారాయణపురం ఎంపీపీ ఉమా ప్రేమ చందర్ రెడ్డి, నాంపల్లి జెడ్పీటీసీ ఏ.వి.రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న, మునుగోడు వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నల్లగొండ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో నల్లగొండ పట్టణంలోని మూడో వార్డు పాతపల్లె, నల్లగొండ మండలంలోని కాజీరామారం గ్రామానికి చెందిన బీసీ సంఘం నేతలు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు పాల్గొన్నారు.

వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

చిట్యాల : మండలంలోని వనిపాకల సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహతోపాటు పలువురు వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో వార్డు సభ్యులు బొడ్డుపల్లి రమేష్, మేడి రవి, నాయకులు అక్కెనపల్లి అనిల్, మేడి అంజి, మామిడి శంకర్‌లతో పాటు మరికొందరు ఉన్నారు.

కేతేపల్లి నుంచి..

కేతేపల్లి : మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, బీరం జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో వార్డు సభ్యుడు జటంగి వెంకన్న, నీలకంఠం రాంబాబు, జటంగి శివ, మహేష్, ఉప్పుల రమేష్, ఏర్పుల నాగయ్య, జటంగి సైదులు తదితరులు ఉన్నారు.



నల్లగొండ : కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



చిట్యాల : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న వేముల వీరేశం

సంక్షేమ పథకాల అమలు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

- బీఆర్‌ఎస్ పార్టీ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్‌పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం శాలిగౌరారం మండలంలోని మాధారంకలాన్, ఇటుకులపహాడ్, పెర్కకొండారం, ఊట్కూరు, ఆకారం, వల్లాల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కిశోర్ కుమార్‌కు మహిళలు మంగళహారతులు, బోనాలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కిశోర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గడిచిన దశాబ్ద కాలంలో చేసిన అభివృద్ధిని చూసి తనను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్ ఎంపీపీ కందుల అనితారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యుడు జేరిపోతుల చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జేరిపోతుల మంజుల, భీమనగాని పుష్ప, యానాల లింగారెడ్డి, వలిశెట్టి చంద్రకళ, మాదగోని కవిత పాల్గొన్నారు.



పెర్కకొండారంలో మాట్లాడుతున్న గాదరి కిశోర్‌కుమార్

అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్‌ఎస్‌దే

- సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నకిరేకల్ : తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. నకిరేకల్‌లో శుక్రవారం సీపీఎం అభ్యర్థి బొజ్జ చిన వెంకులు నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎంను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందాల ప్రమీల, మేక అశోక్‌రెడ్డి, జిట్టా నగేష్, వంటిపాక వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న, ఏర్పుల తాజేశ్వర్, సాకుంట్ల నర్సింహ, పెంజర్ల సైదులు, జిల్లెల పెంటయ్య, వంటిపాక కృష్ణ, లకపాక రాజు, ఆదిమల్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు షోలో మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి



నకిరేకల్ : కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నలగాటి ప్రసన్నరాజ్



చండూరు : బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని 4, 5వ వార్డుల నుంచి వివిధ పార్టీల నాయకులు బోయపల్లి అనంత్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు శుక్రవారం మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు నకిరెకంటి రామలింగం గౌడ్, ఇరిగి రామకృష్ణ, నేలపట్ల యాదగిరి, నకిరెకంటి వెంకన్న, ఇరిగి రామన్న తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో నేలపట్ల భిక్షమయ్య, అయితగోని లక్ష్మీపతి, నేలపట్ల అంజయ్య, అంబాల అంజయ్య, బోయపల్లి వెంకన్న, సల్కునూరి సైదులు, గండు నాగరాజు, ఆంజనేయులు, నకిరెకంటి వెంకన్న, బొల్లం సీతారాములు, బొల్లం మల్లయ్య, చింతకుంట్ల శ్రీనివాసులు, బొల్లేపల్లి చిన్న మల్లేష్, నెట్టు శంకర్, యాదయ్య, బషీర్, హుస్సేన్, లతీఫ్, రంజాన్, ఇమామ్, గండు వెంకన్న, మారగోని నరసింహ ఉన్నారు.

చిట్యాల : పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకుడు శేపూరి రవీందర్, చిట్యాల ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, పందిరి రమేష్, జిట్ట బోందయ్య, బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్, గోదుమగడ్డ జలంధర్‌రెడ్డి, పాటి మాధవరెడ్డి, షూకూర్, రుద్రవరం యాదయ్య పాల్గొన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో కళ్ళెం అశోక్, శిరిషాల మహేష్, కల్లెం రవి, దాసరి శరత్‌లతోపాటు మరో యాభై మంది వరకు ఉన్నారు.



కనగల్ : బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కంచర్ల

కేటీఆర్ సమక్షంలో..

నకిరేకల్ : కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ తన అనుచరులతో కలిసి శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, డాక్టర్ చెరుకు సుధాకర్ తదితరులు ఉన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మంగళపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సందినేని వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

కంచర్ల సమక్షంలో..

కనగల్ : పగిడిమర్రి, తేలకంటిగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 50మంది నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాషా, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, బైరగోని వెంకన్న, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, బుర్రి శ్రీమాన్, టంగుటూరి వెంకన్న తదితరులున్నారు.

పాఠశాలల్లో దీపావళి వేడుకలు



నల్లగొండలోని విపస్య హైస్కూల్‌లో దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



చిట్యాల : ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని విపస్య హైస్కూల్‌లో శుక్రవారం దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ బండారు ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల : పట్టణంలోని కేటీఎస్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్, గ్రీన్ గ్రోవ్ పాఠశాలల్లో శుక్రవారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్స్‌పాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాల్లో తనిఖీలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామంలోని పలు బెల్టు దుకాణాల్లో శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓ దుకాణంలో 5.04లీటర్ల మద్యం, 7.80లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకుని బెల్టు షాపు యజమానిపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ నాగలత తెలిపారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 112 కేసులకు సంబంధించి 26మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మద్యం పట్టివేత

మిర్యాలగూడ అర్బన్ : రైల్లో అక్రమంగా మద్యం తరలించేందుకు ప్రయత్నిస్తున్న వారిని రైల్వే పోలీసులు గుర్తించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐలు జీపికె.రెడ్డి, సాలకమ్మ వివరాల ప్రకారం.. మిర్యాలగూడ నుంచి నడికుడికి మద్యాన్ని తరలిస్తుండగా మొత్తం 25 లిక్కర్ ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసి స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణకు సరెండర్ చేశామని తెలిపారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పల్నాటి వెంకట్‌రెడ్డి

మాడుగులపల్లి : భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాడుగులపల్లి మండలం గురప్పగూడెం గ్రామానికి చెందిన పల్నాటి వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి జిల్లా కేంద్రంలో వెంకట్‌రెడ్డికి నియామక పత్రం అంజేశారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని ఆయనకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా క్యాడర్‌ను సమాయత్తం చేయాలన్నారు. తనకు జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన పార్టీ అధిష్ఠానానికి ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



వెంకట్‌రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి